WWW.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

23-1-2025





05

## కేటీఆర్‌తో సత్తుపల్లి నాయకుల సమావేశం

హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్ వేదికగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టి. రామారావు అధ్యక్షతన సత్తుపల్లి నాయకుల ప్రత్యేక సమా వేశం జరిగింది.

ఖమ్మం సిటీ, జనవరి22, మహా



03

## ఆదివాసి గ్రామానికి మంచినీటి సౌకర్యం కల్పించాలి

సింగరేణి నిర్వాసిత ఆదివాసి గ్రామమైన పెద్దపల్లికి త్రాగునీటి సౌకర్యం వెంటనే కల్పించాలని, రహదారి సౌకర్యం, విద్యుత్ సౌకర్యం కల్పించాలని పినపాక నియోజకవర్గం పరిధిలోని మణుగూరు అశ్వాపురం పినపాక మండలాలకు పలు గిరిజన ఆదివాసి గ్రామాలకు మౌలిక సదుపాయాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరుతూ బుధవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఐఎఫ్టియు ఆధ్వర్యంలో శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లుకి వినతిపత్రం అందజేశారు.

మణుగూరు, జనవరి 22, మహా



02

## ఆందోళన వద్దు..!

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్


ప్రజలు ఎటువంటి ఆందోళన పెట్టుకోవద్దు..ప్రభుత్వం చేపట్టబోయే నాలుగు సంక్షేమ పథకాల లబ్ది అర్హులందరికి అందించనున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం నగరంలోని 28వ డివిజన్ ప్రకాశ్ నగర్ లో నిర్వహించిన ప్రజాపాలన వార్డు సభలో కలెక్టర్ పాల్గొన్నారు. డివిజన్ ప్రజలు తమ సందేహాలను కలెక్టర్ ను అడిగి నివృత్తి చేసుకున్నారు.



# 26న నాలుగు పథకాలు ప్రారంభిస్తాం

### రాష్ట్ర రెవిన్యూ, గృహా నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన నాలుగు సంక్షేమ పథకాలను ఈ నెల 26 న ప్రారంబించనున్నట్లు రాష్ట్ర రెవిన్యూ, గృహా నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. మండలం లోని మోటాపురం, కోరట్లగూడెం, కోనాయిగూడెం, పైనంపల్లి, అప్పల నరసింహాపురం, కొంగర, కట్టుకాచారం, బుద్ధారం గ్రామాలలో బుధవారం పర్యటించారు. పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన, ప్రారంభోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...నిజమైన అర్హులను ఎంపిక చేసేందుకే మళ్లీ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ సభలు నిర్వహిస్తామని అన్నారు. నాలుగు పథకాలకు -జాబితాలో పేర్లు రాకపోతే ఎవరూ కూడ ఆధైర్యపడవద్దని అన్నారు. నాలుగు రోజుల పాటు విడతల వారీగా ఆయా గ్రామాలలో జరిగే గ్రామ సభలలో దరఖాస్తులు చేసుకునే వారిలో నిజమైన అర్హులు ఉంటే వారికి వెంటనే పథకాలు అందించటం జరుగుతుందని అన్నారు. రెచ్చగొట్టే మాటలను ఈ ప్రభుత్వం పట్టించుకోదని, చిత్తశుద్ధి తో పని చేయటమే ఈ ప్రభుత్వంకు తెలుసన్నారు.



నేలకొండపల్లి, జనవరి 22 మహా

04

# సార్‌కు స్పెషల్ థ్యాంక్స్





**పాలేరు, జనవరి 22,మహా:** దక్షిణ భారతదేశంలోనే అత్యంత గొప్ప దేవాలయమైన ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండల కేంద్రంలోని కాకతీయుల కాలం నాటి గణపేశ్వరాలయం (శివాలయం ) అభివృద్ధి కోసం తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం,సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక నిధులు కేటాయించడం పట్ల ఆలయ పాలక కమిటీ స్పెషల్ థ్యాంక్స్ చెప్పారు. ఈమేరకు ఆలయం అభివృద్ధి కోసం భారీగా నిధులు విడుదల చేయగా, భక్తులు, ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం కూసుమంచి శివాలయంలో పాలకమండలి, గ్రామస్థులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ రేలా ప్రదీప్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్, ఆలయ ఈవో శ్రీకాంత్ మాట్లాడుతూ ఆలయం అభివృద్ధి కి సహకరించాలని మంత్రిని కోరగా, స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆలయం అభివృద్ధి కోసం రూ.3, 30,50,000 మూడు కోట్ల ముప్పై లక్షల యాభై వేల రూపాయలు మంజూరు చేశారని, వారికి ధన్యవాదాలు తెలిపారు. దేవాలయ ఆవరణంలో కల్యాణ మండపం నిర్మాణం కోసం రూ.26లక్షలు, పాకశాల నిర్మాణం కోసం రూ.8.50లక్షలు, ఆఫీస్ రూమ్, స్టోర్ రూమ్ నిర్మాణం కోసం రూ.15.50లక్షలు, అర్చి, గేటు కోసం రూ.14.50లక్షలు, ప్రకారం విల్ కట్టడానికి రూ.141లక్షలు, శోభిత మండపం కోసం రూ.125 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. దీంతో ఆలయ అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపిన మంత్రి పొంగులేటికి శ్రీనివాస్ రెడ్డి కి, అందుకు సహకరించిన ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ప్రత్యేకంగా కూసుమంచి శివాలయంలో మంత్రి పేరుతో అభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ పాలక మండలి సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరైయ్యారు.

# ఖమ్మం వాసికి రెబల్ స్టార్ కృష్ణంరాజు ప్రతిభా పురస్కారం



**ఖమ్మం సిటీ, జనవరి 22 , మహా.:** మాజీ కేంద్ర మంత్రి కృష్ణంరాజు జయంతి సందర్భంగా, ఎఫ్ టీపీసీ ఇండియా, తెలుగు సినిమా వేదిక సంస్థలు సినిమా, విద్య, వైద్య, సామాజిక రంగాలకు సంబంధించిన ప్రముఖులను రెబల్ స్టార్ కృష్ణంరాజు ప్రతిభా పురస్కారాలతో గౌరవించాయి. ఈ కార్యక్రమం బషీర్ బాగ్ సురవరం ప్రతాపరెడ్డి ప్రెస్ క్లబ్‌లో నిర్వహించబడింది. ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి సినీ, బుల్లితెర నటుడు, కాస్టింగ్ డైరెక్టర్ ఎస్.పి.ఆర్ సాయి ప్రసాద్ ఉత్తమ పురస్కారంతో పురస్కారితులైనాడు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు చైతన్య జంగా, కార్యదర్శి విజయ్ వర్మ పాకలపాటి మాట్లాడుతూ, రెబల్ స్టార్ కృష్ణంరాజు ప్రతిభా పురస్కారాల ఉద్దేశం విద్య, వైద్య, సామాజిక రంగాల్లో సేవలందిస్తున్న ప్రముఖులను ప్రోత్సహించడమే అని చెప్పారు. వీరు, ఈ అవార్డుల కార్యక్రమం ద్వారా రెబల్ స్టార్ కృష్ణంరాజు ఆశయాలను సాకారం చేసుకునేందుకు, నైపుణ్య సాధన చేసిన వారిని ప్రోత్సహించాలని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం నిర్వహించాలని యూనిట్ ప్రణాళికలు రూపొందించిందని చెప్పారు. ఈ ఏడాది నిర్వహించిన కార్యక్రమంలో, ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ చైర్మన్ డాక్టర్ నేమ్ సింగ్ ప్రేమి, తెలంగాణ మూవీ అండ్ టీవీ డిజిటల్ ఆర్టిస్ట్ యూనియన్ అధ్యక్షులు రాజశేఖర్ అంగిని, ఘజల్ శ్రీనివాస్ చేతుల మీదుగా సాయి ప్రసాద్ అవార్డును అందుకున్నాడు.

# గ్రామసభలు గందరగోళం

**ముదిగొండ జనవరి 22(మహా న్యూస్ ):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందించే లక్ష్యం మండలంలో పక్కదారి పట్టింది.ప్రభుత్వ సంక్షేమ పథకాల ఎంపికదారులు ఎంపికపై మండలంలో 8 పంచాయతీలలో గ్రామసభలు గందరగోళంగా జరిగాయి.అధికారులు,గ్రామస్తుల మధ్య స్వల్పంగా వాగ్వావాదాలు చోటు చేసుకున్నాయి.దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి పోలీసు పహారా నడుము గ్రామసభలు కొనసాగాయి. గోకినేపల్లి, న్యూలక్ష్మీపురం, సువర్ణాపురం ముత్తారం,పంద్రేగుపల్లి,వల్లభి, వనం వారికిష్టాపురం, కట్టకూరు.గ్రామపంచాయతీలలో బుధవారం గ్రామసభలు,గ్రామస్తుల నిరసన మధ్య నిర్వహించారు.గోకినేపల్లి గ్రామసభలో సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో గ్రామసభలో నిరసన తెలిపారు.పథకాల లబ్ధిదారుల ఎంపిక అవకతవకలు జరిగాయని సిపిఐ(ఎం) జిల్లా నాయకులు వాసిరెడ్డి వరప్రసాద్ అధికారులను నిలదీశారు.గ్రామసభను వాయిదా వేసి మరోసారి నిర్వహించాలని ఆయన పట్టుపట్టారు.దీంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు వాసిరెడ్డితో వాగ్వాదానికి దిగారు.ఇద్దరు మధ్య కొద్దిసేపు వాదన జరగగా అధికారులు సర్దిచెప్పారు.పథకాల లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేయాలన్నారు.

# ఆందోళన వద్దు..!

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**ఖమ్మం, జనవరి -22, మహా:** ప్రజలు ఎటువంటి ఆందోళన పెట్టుకోవద్దు..ప్రభుత్వం చేపట్టబోయే నాలుగు సంక్షేమ పథకాల లబ్ధి అర్హులందరికి అందించనున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం నగరంలోని 28వ డివిజన్ ప్రకాశ్ నగర్ లో నిర్వహించిన ప్రజాపాలన వార్డు సభలో కలెక్టర్ పాల్గొన్నారు. డివిజన్ ప్రజలు తమ సందేహాలను కలెక్టర్ ను అడిగి నివృత్తి చేసుకున్నారు. ఇందిరమ్మ ఇళ్ళు, క్రొత్త రేషన్ కార్డులు, రేషన్ కార్డుల అప్డేట్ లపై కలెక్టర్ స్పష్టంగా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం అర్హులందరినీ ఎంపిక చేసి పారదర్శకంగా ప్రభుత్వ పథకాల అమలు చేయడం జరుగుతుందని, ప్రాథమికంగా ప్రకటించిన జాబితాలో ఒకటి రెండు మిస్ అయినా ఎటువంటి ఆందోళన అవసరం లేదని, దరఖాస్తు అందిస్తే వాటిని విచారించి పథకాల లబ్ధి చేకూరుస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో ఎవరికైనా సొంత ఇండ్లు ఉండి ఉంటే సమాచారం అందిస్తే విచారణ చేస్తామని, ఇండ్లు ఉన్న వారి పేర్లు తొలగించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ గజ్జెల లక్ష్మి వెంకన్న, డివిజన్ ప్రత్యేక అధికారి, మునిసిపల్ ఏఇ బాబు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శాంతి నిలయంకి బియ్యం వితరణ



**బోనకల్,జనవరి22, మహా:** మండల కేంద్రంలో ఉన్న శాంతి నిలయంకు వైరా మండలం అష్టగుర్తి గ్రామానికి చెందిన గుమ్మ మాధవి రెండవ వర్ధంతి సందర్భంగా వారి కుమార్తె వినీత రజిత వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో శాంతి నిలయం కు 50 కేజీల బియ్యం పండ్లు బిస్కెట్ మంగళవారం అందజేశారు.ఈ కార్యక్రమంలో గుమ్మ సురేష్ షేక్ సైదబాబు షేక్ నవి ఆర్ నాగేశ్వరరావు సిస్టర్ ఆల్ ఫీ, శ్యామల, రోసాలియా పాల్గొన్నారు.సిస్టర్ ఆల్ పి శ్యామల రోసాలియా ప్రేమ తదితరులు పాల్గొన్నారు

# బేటి బచావో బేటి పడావో దశాబ్ది ఉత్సవాలు




**ఖమ్మం, జనవరి 22, మహా:** బేటి బచావో బేటి పడావో దశాబ్ది ఉత్సవాలు మంగళవారం ఖమ్మం జిల్లా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం జిల్లా సంక్షేమ అధికారి రామ్ గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభమైంది. బాలికల సాధికారతపై ర్యాలీ నిర్వహించి, నృత్య పోటీలు చేపట్టి విజేతలకు బహుమతులు అందజేశారు. మహిళా సాధికారత కేంద్రం జిల్లా సమన్వయకర్త సమ్రీన్ బేటి బచావో బేటి పడావో ప్రతిజ్ఞను చేపట్టి, బాల్య వివాహాల వల్ల కలిగే సమస్యలపై వివరించారు. బాల్య వివాహాలు బాలికల చదువుకు ఆటంకంగా మారడమే కాకుండా, పేదరికానికి, లింగ వివక్షకు దారితీస్తాయని అన్నారు. కార్యక్రమంలో మహిళా సాధికారత సమన్వయకర్త సమ్రీన్, జెండర్ నిపుణులు ప్రమీల, సత్యేష్, అకౌంటు సహాయకుడు అక్బర్ సలీం, ఉపాధ్యాయులు రాజేంద్ర ప్రసాద్, ఐసీడీఎస్ సూపర్వైజర్ రాధిక, అంగన్వాడీ టీచర్లు, శక్తి సదన్ సూపరింటెండెంట్ ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

## వృథాగా సాగర్ కాలువ పొంగి పోతున్న నీరు



**బోనకల్,జనవరి 22,మహా :** మండల కేంద్రంలో గత కొన్ని సంవత్సరాలుగా ఎన్నోసార్లు మండల కేంద్రం పక్కనే ఉన్న ఎన్ఎస్పి కాలువ పొంగిపొర్లి రైతులకు చేరవలసిన నీరు వృధాగా పోతుంటే ఎన్ఎస్పి అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారు. రైతులకు సరైన సమయానికి నిరం అందించలేని ఎన్ఎస్పీ అధికారులు అదే నీటిని వృధా చేయటంలో ముందున్నారని స్థానిక ప్రజలు విమర్శిస్తున్నారు. మండల కేంద్రంలోని మెయిన్ సెంటర్ దిగువన ఎన్ఎస్పీ కాలువలో గత కొన్ని సంవత్సరాల ఎన్నోసార్లు కాలువ పొంగిపొర్లు సాగునీరు ఇళ్ల మధ్యకి చేరడమే కాకుండా ఇళ్లల్లోకి చేరుతుండడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డ సంఘటనలు ఎన్నో ఉన్నాయి. ప్రస్తుతం ఇప్పుడు కూడా అదే రీతిలో నీరు కాలువ పొంగిపొర్లి ఇళ్ల మధ్యలోకి నీరు పారుతూ ఉండడంతో స్థానికులు ఇంటి నుండి బయటికి రాలేక ఇంట్లో ఉన్న వారి ద్విచక్ర వాహనాలు,కార్లు బయటకు తీయలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఇదంతా తెలిసి కూడా ఎన్ఎస్పి అధికారులు చోద్యం చూస్తూ నిర్లక్ష్యం వహిస్తున్నారని స్థానికులు ఘాటుగా విమర్శిస్తున్నారు.ఇప్పటికైనా మండల అధికారులు తగు చర్యలు తీసుకొని సాగునీరు వృధా కాకుండా నీరు ఇళ్ల మధ్యకు రాకుండా చూడాలని కోరుతున్నారు.

## పౌర సరఫరాల శాఖ రేషన్ బియ్యం పంపిణీ అలసత్వం



**ఎర్రుపాలెం, జనవరి 22, మహా :** పౌర సరఫరాల శాఖ ద్వారా రేషన్ బియ్యం పంపిణీ చేయడం ప్రభుత్వానికీ, ప్రజలకీ కీలకమైన సామాజిక సేవా కార్యక్రమం. కానీ, ఈ రేషన్ పంపిణీ ప్రక్రియలో వచ్చే అలసత్వం వల్ల పేద, మధ్య తరగతి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రేషన్ బియ్యం సకాలంలో అందక ప్రజలు రోజువారీ అవసరాలకు ఇబ్బంది పడుతున్నారు. మండలంలోని మీనవోలు గ్రామంలో ఈనెల ఒకటో తారీఖున ఇవ్వాల్సిన రేషన్ బియ్యాన్ని 18వ తేదీన మొదలుపెట్టి 22వ వరకు ఇస్తారని చెప్పడంలో గ్రామ ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. గ్రామంలో మొత్తం 1017 రేషన్ బియ్యం లబ్ధిదారులు ఉన్నారు. వీరిలో వృద్ధాప్యం కారణం వల్ల డిజిటల్ తంబు పడక కొంత ఆలస్యం జరుగుతుంది. గ్రామాలలో పొలం పనులు ఉన్న అన్ని వదిలేసుకొని రేషన్ బియ్యం కోసం ఎదురుచూస్తూ ఉన్నారు. 15 రోజులు ఇవ్వాల్సిన రేషన్ బియ్యం ఐదు రోజుల్లో ఇంతమంది లబ్ధిదారులకు ఇవ్వాలంటే ఎలా సాధ్యపడుతుంది. సొసైటీ సీఈఓ రాంబాబు నీ వివరణ కోరగా మాకు రావటమే ఆలస్యం జరుగుతుంది అన్నారు. కొందరు రేషన్ డీలర్లు బియ్యం నిల్వ చేయడంలో లేదా సరైన మొత్తంలో పంపిణీ చేయడంలో అలసత్వం ప్రదర్శిస్తున్నారు.

## ఫిజియోథెరపీ వైద్య శిబిరం విజయవంతం



**చింతకాని. జనవరి. 22 (మహా):** ఈరోజు చింతకాని మండల పరిధిలోని ప్రత్యేక అవసరాలు గల వివిధ రకముల శారీరక వై కల్యములు, ముఖ్యంగా కండరాల మధ్య సమన్వయ లోపం వలన నిలబడటం లోను, అడుగులు వేయడంలోనూ ,నడవడంలోనూ, పుట్టుకతో వచ్చే పాక్షిక పక్షవాతం (సెరిబ్రల్ పాల్సి) వంటి సమస్యలతో బాధపడుతున్న చిన్నారులకు లచ్చుగూడెం హై స్కూల్ ఆవరణలో ఉన్న దివ్యాంగ బాల బాలికల భవిత కేంద్రంలో ఉచిత ఫిజియోథెరపీ వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. దీనికి గాను చింతకాని మండల పరిధిలోని దివ్యాంగ చిన్నారులు వారి తల్లిదండ్రులతో హాజరయ్యారు, ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపీ డాక్టర్ జి వసంత, భవితా కేంద్రం నిర్వాహకులు కేఎస్ కృష్ణారావు ఐఆర్పి, భూక్యాదస్లి ఐఆర్పి పాల్గొన్నారు

## స్పోర్ట్స్ కాంపిటేషన్లో దరిపల్లి విద్యార్థుల ప్రతిభ



**ఖమ్మంరూరల్, జనవరి 22 , మహా:** ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం పంచాయతీపరిధిలోని సత్యనారాయణపురం గ్రామంలో గల దరిపల్లి(డేర్) పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు స్పోర్ట్స్ కాంపిటేషన్లో ప్రతిభ చాటారు. బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెంలో గల గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల నందు డిస్టిక్ లెవెల్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ కాంపిటెషన్ నిర్వహించారు. ఇందులో 800,400వందల మీటర్ల రన్నింగ్లో మణిదీప్, లాంగ్జింప్లో విజయ, షాట్పుట్లో సౌమ్యతో పాటు వివిధ విభాగాల్లో విద్యార్థిని, విద్యార్థులు ప్రతిభ కనబరచడంతో వారిన కళాశాల ప్రిన్సిపాల్ దరిపల్లి, కిరణ్, ఫ్యాకల్టీ అభినందించారు.



# ఆదివాసి గ్రామానికి మంచినీటి సౌకర్యం కల్పించాలి

**మణుగూరు, జనవరి 22, మహా:** సింగరేణి నిర్వాసిత ఆదివాసి గ్రామమైన పెద్దపల్లికి త్రాగునీటి సౌకర్యం వెంటనే కల్పించాలని, రహదారి సౌకర్యం, విద్యుత్ సౌకర్యం కల్పించాలని పినపాక నియోజకవర్గం పరిధిలోని మణుగూరు అశ్వాపురం పినపాక మండలాలకు పలు గిరిజన ఆదివాసి గ్రామాలకు మౌలిక సదుపాయాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరుతూ బుధవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఐఎఫ్టియు ఆధ్వర్యంలో శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లుకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి యస్ డి నా సర్ పాషా మాట్లాడుతూ మణుగూరు మండల పరిధిలోని పెద్దపల్లి గ్రామంలో త్రాగునీరు లేక ఆదివాసులు చాలా ఇబ్బంది పడుతున్నారని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పెద్దపల్లికి త్రాగునీటి వసతి కల్పించాలని కోరారు. అదే విధంగా పినపాక నియోజకవర్గం పరిధిలోని మణుగూరు అశ్వాపురం పినపాక మండలాల లో పలు గిరిజన, ఆదివాసి గ్రామాలకు మౌలిక సదుపాయాలైన త్రాగునీరు రోడ్లు విద్యుత్ సౌకర్యం లేక గిరిజనులు ఆదివాసీలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఆదివాసి గిరిజన గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు ప్రత్యేకించి బుగ్గ ఖమ్మంతోగు బుడుగుల రహదారి లేక చాలా గిరిజనుల కష్టాలు వర్ణనాతీతం. ప్రతి పనికి వారు మణుగూరు రావాల్సి ఉంటుంది కానీ రహదారి సౌకర్యం లేక ప్రత్యేకించి వర్షాకాలంలో మరింత ఇబ్బందులకు గురవుతున్నారు. సత్వరమే బుగ్గ ఖమ్మం తోగు రోడ్డు పనులు ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా నాయకులు మిడిదొడ్ల నాగేశ్వరరావు, ఏరియా అధ్యక్షులు అంగోత్ మంగీలాల్, జిల్లా నాయకులు నల్లా రమేష్ సాధన పల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

## బీటి రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభించలేదు

**మణుగూరు రైల్వే స్టేషన్ సమీపంలోని రాయనపేట గ్రామానికి రహదారి కోసం ఐటీడీఏ ద్వారా డబ్బయి ఐదు లక్షల రూపాయలు నిధులు మంజూరయ్యాయి ఇంకా బీ టి రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభించలేదన్నారు. ఎమ్మెల్యే ద్వారా రోడ్డు పనులు ప్రారంభించేలా చూడాలని కోరారు. దీంతోపాటు రేగుల గండి, సర్వాయి గుంపు, అశ్వాపురం మండల పరిధిలోని రాయనపేట, కుమ్మరి గుంపు, మనుబోతుల గూడెం, విప్పల గుంపు, పినపాక మండల పరిధిలోని ఎర్రగోడు పిట్టతోగు, అంగూరు గూడెం, టేకులగూడెం, చింతలపాడు, కొత్త గుంపు, మామిళ్ళ గుంపు, కృష్ణ సాగర్ గుంపు తదితర వలస గొత్తి కోయల గ్రామాల మౌలిక సదుపాయాలన్న రహదారి సౌకర్యం విద్యుత్ త్రాగునీటి సౌకర్యం కల్పనకు ప్రభుత్వం మరియు ఐటిడిఏ ద్వారా తగు చర్యలు చేపట్టాలని ఆయన ఎమ్మెల్యే కోరారు.**

## సామూహిక అనఘాష్టమి వ్రతాలు

**ఖమ్మం సిటి, జనవరి 22, మహా.: ఖమ్మం నగరంలోని 45వ డివిజన్ మామిళ్ళగూడెం బస్ డిపో రోడ్ వద్ద గల శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణమండపంలో బుధవారం ఉదయం సామూహిక అనఘాష్టమి వ్రతాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భగవద్గీతలోని 18 అధ్యాయాల 700 శ్లోకాల పారాయణం ద్వారా కార్యక్రమానికి శోభ పెంచారు. అనంతరం శ్రీ దత్తాత్రేయ అనఘాష్టమి వ్రతాలు వేడుకగా జరిగాయి.**



# 26న నాలుగు పథకాలు ప్రారంభిస్తాం

## రాష్ట్ర రెవిన్యూ, గృహా నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి







**నేలకొండపల్లి, జనవరి 22 మహా:** తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన నాలుగు సంక్షేమ పథకాలను ఈ నెల 26 న ప్రారంబించనున్నట్లు రాష్ట్ర రెవిన్యూ, గృహా నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కోన్నారు. మండలం లోని మోటాపురం, కోరట్లగూడెం, కోనాయిగూడెం, పైనంపల్లి, అప్పల నరసింహాపురం, కొంగర, కట్టుకాచారం, బుద్ధారం గ్రామాలలో బుధవారం పర్యటించారు. పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన, ప్రారంభోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...నిజమైన అర్హులను ఎంపిక చేసేందుకే మళ్లీ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ సభలు నిర్వహిస్తామని అన్నారు. నాలుగు పథకాలకు –జాబితాలో పేర్లు రాకపోతే ఎవరూ కూడ ఆధైర్యపడవద్దని అన్నారు. నాలుగు రోజుల పాటు విడతల వారీగా ఆయా గ్రామాలలో జరిగే గ్రామ సభలలో దరఖాస్తులు చేసుకునే వారిలో నిజమైన అర్హులు ఉంటే వారికి వెంటనే పథకాలు అందించటం జరుగుతుందని అన్నారు. రెచ్చగొట్టే మాటలను ఈ ప్రభుత్వం పట్టించుకోదని, చిత్తశుద్ధి తో పని చేయటమే ఈ ప్రభుత్వం కు తెలుసన్నారు. ప్రతీ గ్రామ సభలో కొందరు ఉద్ధేశ పూర్వకంగా కావాలని మాట్లాడుతున్నారని అన్నారు. గత ప్రభుత్వం ఏనాడు కూడ గ్రామ సభలు నిర్వహించలేదని అన్నారు. అర్హులైన వారికి ఇళ్లు ఇస్తామని ఏ పైరవీ అక్కర్లేదు అన్నారు. ఇప్పుడు ఇచ్చే అప్లికేషన్ లో అర్హులైన వాటిని కూడ పరిశీలిస్తామని అన్నారు. గత ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడ ఇవ్వలేదని అన్నారు. పర్యటన లో కొంగర గ్రామం వద్ద నాట్లు వేసే కూలీల వద్ద ఆగి...వారితో ముచ్చటించారు. అక్కా...చెల్లి అంటూ అప్యాయంగా పలకరించారు. తాను చిన్నతనంలో నాన్న తో కలిసి వ్యవసాయ పనులు చేశానని పేర్కోన్నారు. హైద్రాబాద్‌లో ఉన్నా...పుట్టి పెరిగింది.. నారాయ ణపురంలోనేనని అన్నారు. అంతకు ముందు మంత్రిని మోటాపురంలో రావెళ్ల కృష్ణారావు ఆధ్వర్యంలో గజమాలతో ఘనంగా సన్మానించారు. రాష్ట్ర ఇరిగేషన్ కార్పోరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, ఆర్డీవో నరసింహారావు, స్పెషల్ ఆఫీసర్ రమేస్, మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, స్వర్ణకుమారి, శాఖమూరి రమేష్, కొడాలి గోవిందరావు, భద్రయ్య,బొడ్డు బొందయ్య, రావెళ్ల కృష్ణారావు, బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల అంజిని, బోయిన వేణు, పెంటమళ్ల పుల్లమ్మ, పాకనాటి సంగీత, గుడిమళ్ల మధు, తదితరులు పాల్గొన్నారు.

## మిరపతోటల పరిశీలన

**ఖమ్మంరూరల్, జనవరి 22 , మహా:** మండలంలోని ముత్తగూడెం గ్రామం లో ఉద్యనవనశాఖ ఆద్వర్యం లో బుధవారం మిరపతోటలను ధికా రులు, శాస్త్రవేత్తలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎర్రనల్లిపురుగు, కాయకుళ్లు తెగులు ఆశించినట్లు గుర్తించారు. నివారణకు రైతులు తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలను సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ రాజాగౌడ్, శాస్త్రవేత్త కత్తుల నాగరాజు, మధిర ఉద్యాన అధికారి విష్ణు, పాలేరు ఉద్యాన అధికారిని అపర్ణ పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 10లోపు అందుబాటులోకి

మంత్రులు, పొంగులేటి, తుమ్మల ఆదేశాలతో శరవేగంగా పనులు

రూ.37 కోట్లతో 3 మార్కెట్ అప్రోచ్ రోడ్లకై ప్రభుత్వానికి నివేదిక

### మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు



**ఖమ్మం రూరల్ ,జనవరి 22 ,మహా :** మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాలతో మద్దులపల్లి మార్కెట్ ని రైతుల సౌకర్యార్థం ఫిబ్రవరి 10లోపు అందుబాటులోకి తీసుకువస్తామని మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు అన్నారు. బుధవారం ఖమ్మం రూరల్ మండలం మద్దులపల్లి పంచాయతీ పరిధిలోని నిర్మాణం జరుగుతున్న మార్కెట్లో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఖమ్మం నగరంలోని మార్కెట్ను ఆధునీకరణ చేస్తుండటంతో రైతులకు మద్దులపల్లి మార్కెట్ను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు శరవేగంగా పనులు జరుగుతున్నాయన్నారు. ఎన్ఎస్పి భూమి పై ఉన్న అడ్డంకులు తొలగిపోయాయని ఆ భూమిని రెవెన్యూ ఆధ్వర్యంలో మార్కెట్ కు అప్పగించనున్నారు. మార్కెట్ ప్రారంభోత్సవంతో పాటు కార్యకలాపాలకు కొనసాగడంలో కావాల్సిన మెకానిజంపై మార్కెట్ పాలకవర్గం ఆధ్వర్యంలో తీర్మానం చేసినట్టు తెలిపారు. మద్దులపల్లి టు మార్కెట్ , ఆటోనగర్ టు మార్కెట్ , గొల్లగూడెం టు మార్కెట్ వరకు ఉన్న ఈ మూడు రోడ్లు 100 అడుగులు,డివైడర్ తో ఏర్పాటు జరగనున్నాయన్నారు. దీనిపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. అందులో భాగంగా ఆర్ అండ్ బి అధికారులు ఎస్టిమేషన్ కూడా వేశారన్నారు. రూ . 37 కోట్ల వ్యాయామంతో నిర్మించనున్న రోడ్ల ప్రపోజల్ ప్రభుత్వానికి నివేదించినట్లు తెలిపారు. కావున త్వరితగతిన సంబంధిత పనులు సైతం ప్రారంభం కానున్నాయని రైతులు మార్కెట్ను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ పంతులు నాయక్ , ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్య సురేష్ నాయక్ , కందుకూరి వెంకటనారాయణ, ఏటుకూరి సుధాకర్, మండల నాయకులు గునిగంటి సురేష్, కళ్లెం శేశిరెడ్డి, కొక్కు రాజు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ రేషన్ కార్డులు.. ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి



**చింతకాని, జనవరి 22 , మహా:** అర్హులందరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, ఆత్మీయ భరోసా పథకాలు అందించాలని చింతకాని మండల అధ్యక్షులు పెంట్యాల పుల్లయ్య డిమాండ్ చేశారు. బుధవారం వైస్ ఎంపీపీ గురిజాల హనుమంతరావు నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పార్టీలకతీతంగా పారదర్శకతతో పథకాలు అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క సహా మంత్రులు గ్రామసభల ద్వారా అర్హులను ఎంపిక చేస్తామని చెప్పినా, కాంగ్రెస్ నేతల ప్రాధాన్యంతో జాబితాలు రూపొందుతున్నాయని విమర్శించారు. అర్హుల ఉపేక్షను భరించేది లేదని, తగిన పోరాటాలు చేసేందుకు సిద్ధమని హెచ్చరించారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి బొడ్డు వెంకట రామారావు, మాజీ వైస్ ఎంపీపీ గురిజాల హనుమంతరావు, యువజన విభాగం అధ్యక్షుడు పిన్నెల్లి శ్రీనివాస్, పొట్ల సీతయ్య, వెంకటేశ్వర్లు, చింతాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## హామీలతో కాలం వెళ్ళుతున్న ప్రభుత్వం



**ఖమ్మం సిటి, జనవరి 22, మహా:** అర్హుల జాబితా అని ఒకసారి, సర్వే అని ఒకసారి, ప్రజా పాలన అని ఒకసారి, ఇప్పుడు తిరిగి వార్డు సభ అనే పేరుతో అర్హులకు పథకాలు అందకుండా కాలం వెళ్ళుతున్న ప్రయత్నం రాష్ట్ర ప్రభుత్వం చేస్తుంది అని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ ఆరోపించారు. బుధవారం ఖమ్మం నగరంలోని 23వ డివిజన్ సభలో అధికారులకు వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా శ్రీకాంత్, వై విక్రమ్ మాట్లాడుతూ ఈ వార్డ్ సభలో కేవలం ఇంటి కోసం దరఖాస్తు చేసుకున్న వారి సంఖ్య మాత్రమే ప్రకటించారు. అని మరి ఎప్పుడు సర్వే చేసి అసలు అయినా అర్హులైన జాబితా ఎప్పుడూ ప్రకటన చేస్తారు అని ప్రశ్నించారు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరం దాటింది అని, ఇప్పుడు దరఖాస్తులు తీసుకుని మళ్ళీ ఎప్పుడు అర్హుల జాబితా ప్రకటన చేస్తారో డేట్ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జబ్బర్, మీరా సాహిబ్, వన్ టౌన్ కార్యదర్శి నాగులు మీరా, నాయకులు శ్రీనువాసు రావు, బేగం, నాగేశ్వరరావు, బి అజితా పాల్గొన్నారు

## పోలీస్ అసోసియేషన్ క్యాలెండర్ఆవిష్కరణ



**ఖమ్మం సిటి, జనవరి 22, మహా:** పోలీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముద్రించిన 2025 సంవత్సర క్యాలెండర్‌ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ బుధవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ . పోలీసు సిబ్బంది సమస్యలు పరిష్కరించేందుకు తన వంతుగా కృషి చేస్తామన్నారు. పోలీస్ అసోసియోషన్ అధ్యక్షుడు శ్రీనివాస్, ఉపధ్యాక్షుడు ఏశోబు,రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం. వెంకటేశ్వర్లు, జానీమియా, మోహన్ రావు, పంతులు పాల్గొన్నారు.



# కేటీఆర్‌తో సత్తుపల్లి నాయకుల సమావేశం

**ఖమ్మం సిటీ, జనవరి22, మహా:** హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్ వేదికగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టి.రామారావు అధ్యక్షతన సత్తుపల్లి నాయకుల ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, మునిసిపల్ ఛైర్మన్ మహేష్, కౌన్సిలర్లు, పార్టీ శ్రేణులు హాజరయ్యారు. సత్తుపల్లి మునిసిపల్ పాలక మండలి పదవీ కాలం ఈనెల 26న ముగియనున్న నేపథ్యంలో, స్థానిక రాజకీయ పరిస్థితులు, అభివృద్ధి ప్రణాళికలపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చించారు. నాయకత్వ మార్పులతో పాటు, మునిసిపల్ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని ప్రాధాన్యతా కార్యక్రమాలపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. మాజీ మంత్రులు పువ్వాడ అజయ్ కుమార్, పొన్నాల లక్ష్మయ్య, వీ. శ్రీనివాస్ గౌడ్, పార్టీ కీలక నాయకులు డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు. సమావేశానికి ఖమ్మం జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ ఉమా మహేశ్వరరావు, స్థానిక ప్రముఖులు కూడా హాజరై అభిప్రాయాలు వ్యక్తం చేశారు. నాయకత్వ మార్పులపై కేటీఆర్ ప్రాథమిక దిశానిర్దేశం చేయగా, పార్టీ శ్రేణులు పూర్తి మద్దతు తెలిపారు. సత్తుపల్లి రాజకీయ భవిష్యత్తుకు ఈ సమావేశం కీలక మలుపుగా నిలవనుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## నూతన డాన్స్ అకాడమీ కరపత్రాల ఆవిష్కరణ

**మధిర, జనవరి 22, మహా:** పట్టణానికి చెందిన ప్రముఖ నృత్య కళాకారుడు, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ అండ్ తెలంగాణ బుక్ ఆఫ్ రికార్డు గ్రహీత కళ్యాణపు నాగరాజు పవర్ యూత్ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో 24 వ తేదీ శుక్రవారం నాడు సరికొత్త హంగులతో ప్రారంభం కానున్న కళా సాధన నృత్య కళానికేతన్ ప్రారంభోత్సవ ఆహ్వాన కరపత్రాలను బుధవారం మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, మున్సిపల్ మేనేజర్ ఉదయ్ కుమార్ హెల్త్ అసిస్టెంట్ రేవతి ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నారులలో దాగివున్న కూచిపూడి, భరత నాట్యం, జానపదం, వెస్ట్రన్ సృజనాత్మక నృత్య కళలను నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు వారికి సరియైన అవగాహనతో కూడిన శిక్షణ పొందేందుకు కళా సాధన నృత్య కళానికేతన్ ని చుట్టుపక్కల ప్రాంతాల వారు సద్వినియోగం చేసుకోవాలని తెలియ జేశారు. డాన్స్ అకాడమీ కొరియో గ్రాఫర్ అండ్ ఆర్గనైజర్ కళ్యాణపు నాగరాజు పాల్గొన్నారు.





# నాన్నతో కలిసి శిలపలు తొక్కేది

## మహిళా కూలీలతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**నేలకొండపల్లి, జనవరి 22 మహా :** నాకు వ్యవసాయం చేయడం వచ్చు.... వ్యవసాయం పై నాకూ అవగాహన ఉంది.... నాన్న బతికున్నప్పుడు ఆయనతో కలిసి నా చిన్నతనంలో పొలంలో శిలపలు తొక్కేది... ఉండేది మాత్రమే హైదరాబాద్ నేను పుట్టి పెరిగింది కల్లూరు మండలం నారాయణపురంలోనేనని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. నేలకొండపల్లి మండల పర్యటనలో భాగంగా కొంగర సమీపంలోని పొలాల వద్ద పని చేస్తున్న మహిళా కూలీలను చూసి ఆయన కాన్వాయ్ ఆపారు.... వారి వద్దకు వెళ్లి అక్కా చెల్లి అంటూ వారితో సరదాగ కాసేపు ముచ్చటించారు.... ఈ నెల 26వ తేదీ నుంచి అమలు కాబోతున్న పథకాల గురించి వారికి వివరించారు. ఆ పథకాల జాబితాలో పేర్లు రాని వారు ప్రస్తుతం జరుగుతున్న గ్రామ సభల్లో పేర్లు నమోదు చేసుకుంటే పరిశీలించి ఆ పథకాలను అందిస్తానని హామీ ఇచ్చారు. త్వరలోనే పెన్షన్లు కూడా ఇస్తామని వారితో చెప్పారు.... అక్క చెల్లమ్మలందరూ గాజులు వేయించుకోండని చెబుతూ కొంత నగదు అందజేశారు.

## తెలుగు సాహిత్యంలో యరమల కోటారెడ్డికి డాక్టరేట్

**మధిర, జనవరి 22, మహా:** మండల పరిధిలోని మర్లపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న యరమల కోటారెడ్డికి డాక్టరేట్ లభించింది. తెలుగు సాహిత్యంలో చావా శివకోటి కథలు – సమగ్ర పరిశీలన అనే అంశం మీద ఆచార్య నారి శెట్టి వెంకట కృష్ణారావు పర్యవేక్షణలో పరిశోధన చేసి సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు, దాంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వారు ఆయన చేసిన కృషిని గౌరవించి యరమల కోటారెడ్డికి డాక్టరేట్ ను ప్రకటించింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు భీమరాజు మరియు ఇతర ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు ఆయనకి డాక్టరేట్ రావడం పట్ల అభినందించారు.





# పెద్దలుండి ఏం లాభం...!

**జిల్లాలో గాడి తప్పిన పాలన.. ముగ్గురు మంత్రులు ఉన్న కుదరని సయోధ్య**

## గ్రామసభల నిర్వహణ పట్ల ప్రజల అసంతృప్తి

**ఖమ్మం, జనవరి 22, మహా:** జిల్లాలో పాలన గాడి తప్పింది అనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ఆ దిశగా పనిచేస్తున్నామని అటు పాలకులు ఇటు అధికారులు చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో మాత్రం ఆ పరిస్థితి కనిపించడం లేదు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాది కాలం గడిచినప్పటికీ ఫలితాల్లో మాత్రం ఎటువంటి తేడా లేదు. అభివృద్ధి విషయంలో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందాన తయారైంది. సంక్షేమ పథకాలు ప్రజల వద్దకు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నప్పటికీ అధికార యంత్రం గాడిలో పెట్టడంలో విఫలమైందని చెప్పవచ్చు.

### అధికారుల నిర్లక్ష్యం, ప్రజా ప్రతినిధుల అత్యుత్సాహం

అయితే అధికారుల నిర్లక్ష్యం, ప్రజా ప్రతినిధుల అత్యుత్సాహం, మంత్రులు ఎంపీల మధ్య కుదరని సయోధ్య ఫలితంగా గ్రామసభలు అభాసు పాలవుతున్నాయి. ప్రధానంగా తెలంగాణ రాష్ట్ర రాజకీయ చరిత్రలో ఏ జిల్లాకు దక్కని స్థానం ఖమ్మం జిల్లాకు దక్కినప్పటికీ ఫలితాలు మాత్రం ఆశించిన స్థాయిలో కనిపించడం లేదు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మరో ఇద్దరు ఎంపీలు రామ సహాయం సురేందర్ రెడ్డి, రేణుక చౌదరిలు ఇంకా ఎమ్మెల్యేలు అనేకమంది రాష్ట్రస్థాయి బాధ్యతలు చేపట్టిన నాయకులు ఉన్నప్పటికీ జిల్లాలో పాలన గాడిన పడలేదు.

### గ్రామసభల నిర్వహణలో లోపాలు...

గత రెండు రోజులుగా ప్రారంభమైన గ్రామసభలలో ప్రజల నుంచి పెద్ద ఎత్తున నిరసన జ్వాలలు పెరిగిపోతున్నాయి. గ్రామసభల నిర్వహణ తీరు విషయంలో ఖచ్చితమైన ప్రణాళిక లోపం స్పష్టంగా కనిపిస్తుంది. గ్రామ సభ కంటే ముందు క్షేత్రస్థాయిలో నిర్వహించిన సర్వేలు, సమీక్షలు ఏమి కూడా గ్రామసభల సక్రమ నిర్వహణకు దోహదం చేయలేదు. అధికారులు తయారుచేసిన జాబితా ఒకటి కాగా, ప్రజా ప్రతినిధుల ఒత్తిళ్ళ మేరకు తయారుచేసిన జాబితా మరొకటి కావడం, క్షేత్రస్థాయిలో ప్రజలు ఆశించిన జాబితా మరొకటి కావడం వెరసి గ్రామ సభలు రసాభాసగా మిగిలిపోతున్నాయి. కేవలం కాంగ్రెస్ కార్యకర్తలకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు వర్తిస్తాయా అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అన్ని రకాల అర్హతలు ఉండి కూడా జాబితాలో పేర్లు లేకపోవడం, అదే క్రమంలో మరోమారు అధికారులు దరఖాస్తు చేసుకోవాలని కోరడం వంటి అంశాలు ప్రజలకు మింగుడు పడడం లేదు. ప్రజాప్రతినితో పాటుగా జిల్లాలో ముగ్గురు కలెక్టర్లు ఉన్నప్పటికీ పాలన విధానం గాడిన పడలేదు. జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రులు, ప్రజాప్రతినిధులు గ్రామసభల నిర్వహణ తీరుపై ఎటువంటి ప్రణాళికలు రూపొందించారో అర్థం కాని పరిస్థితి కొన్నది. ప్రజా ప్రతినిధులు చెబుతున్న మాటలకు అధికారులు ఇస్తున్న నివేదికలకు పొంతన లేని పరిస్థితి నెలకొన్నది.

### 6 గ్యారంటీలు అమలులో విఫలం

**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 6 గ్యారంటీలు అమలులో విఫలమైన అధికార ఘనం, పాలకులు క్షేత్రస్థాయిలో ప్రజల పెదవిరుపుకు గురైనారు. ప్రభుత్వం చేపట్టిన నాటి నుండి నేటి వరకు కూడా పాలకులపై కానీ, అధికారులపై కానీ ప్రజలకు ఏమాత్రం విశ్వాసం కలగలేదు. ఈ క్రమంలో ప్రజల మనసులను చోరగొనేందుకు రేవంత్ ప్రభుత్వం ఈనెల 26వ తేదీ నుండి నాలుగు పథకాలను అమలు చేసేందుకు ప్రణాళికలు రూపొందించింది. ఇందులో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా గ్రామ సభలను నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేయాలని భావించింది.**

# నమ్మకం కల్పించండి..!

**మెరుగైన సేవలు అందించాలి**

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**ఖమ్మం, జనవరి- 22, మహా:** ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించి, ప్రభుత్వ ఆస్పత్రులపై నమ్మకాన్ని కల్గించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం ఖమ్మం జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రధాన ఆస్పత్రిలోని క్యాజువాలిటి, వెయిటింగ్ హాల్, ల్యాబ్, డయాగ్నొస్టిక్ సెంటర్, దోబీ మిషనరీస్, ఎంపిహెచ్ డబ్ల్యు. ట్రైనింగ్ సెంటర్, మెడికల్ కళాశాల బాలుర వసతిగృహం, ఎంసిహెచ్, యునాని, ఆయుర్వేద వైద్యశాల, ఓపి, మార్చురీ పక్కనున్న ఖాళీ స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చిన రోగుల సహాయకులతో మాట్లాడి, అందుతున్న సేవలు, ఆస్పత్రిలో ఏవైనా సమస్యలు ఉన్నాయా అని కలెక్టర్ ఆరా తీశారు. అనంతరం అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి ప్రభుత్వ దవాఖానకు వచ్చే వాహనాల పార్కింగ్, హాస్పిటల్ ప్రధాన గేట్, బయట వాహనాల రద్దీ నియంత్రణ, ప్రధాన మార్గం అర్చీ నిర్మాణ విషయమై కలెక్టర్ చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అన్ని రకాల చర్యలు చేపట్టాలని అన్నారు. ఆసుపత్రికి కావాల్సిన వైద్య పరికరాలు, సౌకర్యాల గురించి ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. రోగులకు అందించే భోజనం రుచికరంగా, పౌష్టికాహారంతో కూడుకున్నదై ఉండాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఆసుపత్రిలో నిర్వహణ పక్కాగా ఉండాలని తెలిపారు. టూ వీలర్ పార్కింగ్ నిర్వహణ గురించి అడిగి తెలుసుకున్నారు. పార్కింగ్ కు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఆస్పత్రిలో పారిశుధ్య నిర్వహణ పట్ల నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఆసుపత్రికి వచ్చిన రోగుల వైద్యం నిమిత్తం ఏ విభాగం ఎక్కడ ఉంటుందో తెలిసేలా తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. టాయిలెట్ మరమ్మత్తు పనులు వెంటనే పూర్తి చేయాలని అన్నారు. ఆస్పత్రిలోని క్రిటికల్ కేర్ భవనం వైపు, పరిపాలన భవనం వైపున సిసి రోడ్ల నిర్వహణకు ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా ఆస్పత్రిలోని ప్రధాన ద్వారం వద్ద రోగులకు ఎటువంటి ఇబ్బందులు కలక్కుండా ఏ విభాగం ఎక్కడుందని విషయంపై హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి రోగుల సహాయకులకు తెలపాలని అన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా హాస్పిటల్ సూపరింటెండెంట్ డా. ఎల్. కిరణ్ కుమార్, డిప్యూటీ సూపరింటెండెంట్ డా. బి. కిరణ్, ఆర్ఎంఓ డా. రాథోడ్, గ్రేడ్ 2 నర్సింగ్ సూపరింటెండెంట్ జి. పార్వతమ్మ, వైద్యాధికారులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# సస్యరక్షణ చర్యతోటే నల్లి, నల్లతామర నివారణ



**పాలేరు, జనవరి 22, మహా:** కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం ఉద్యాన పరిశోధన స్థానం కొండమల్లేపల్లి సీనియర్ సైంటిస్ట్ (ఎంటమాలజీ) డాక్టర్ రాజా గౌడ్, జే.వి.ఆర్. ఉద్యాన పరిశోధన స్థానం శాస్త్రవేత్త కత్తుల నాగరాజు, మధిర ఉద్యాన అధికారి విష్ణు, పాలేరు ఉద్యాన అధికారి అపర్ణ, ఖమ్మం జిల్లాలో చింతకాని మండలంలో వందనం, కొదుమూరు గ్రామాలు, ఖమ్మం రూరల్ మండలంలో ముత్తుగూడెం, తిరుమలాయపాలెం మండలంలో పిండిప్రోలు గ్రామాల్లో మిరప తోటలను సందర్శించారు. ఈ క్షేత్ర పర్యటనలో మిరప తోటల్లో నల్ల తామర, ఎర్ర నల్లి పురుగు, కాయ కుళ్ళు తెగులు ఆశించినట్లు తెలిపారు. నల్ల తామర పురుగులు మిరపలో అక్టోబర్ మాసం నుంచి ఆశించి, జనవరి ఫిబ్రవరి మాసంలో ఎక్కువగా వృద్ధి చెంది పూలను లేత చిగుర్లను నాశనం చేస్తూ, ఆకులపై రసం పీల్చడం వల్ల పైముడత లక్షణాలు కనిపిస్తాయని, కాయ దిగుబడులు తగ్గేలా చేస్తాయని తెలిపారు. ఈ పురుగు గత మూడు-నాలుగు సంవత్సరాలుగా మిరప పంటలను నష్టపరుస్తోందని శాస్త్రవేత్తలు తెలిపారు. ఈ పురుగు ఉదృతి అంతటా ఉన్నప్పటికీ, కొన్ని తోటలలో మాత్రమే అధికంగా ఉందని, ఈ పురుగు పోయిన ఏడాది డిసెంబర్ మాసంలో పూత, కాయ దశలో విపరితంగా ఆశించి, తీవ్రనష్టం కలిగించినప్పటికి, ఈ సంవత్సరం మాత్రం మొదటి కోత అనంతరం ఆశించడం వలన పంట నష్టం తక్కువగానే ఉన్నదని, దీని నివారణకు రైతులు సమగ్ర సస్యరక్షణ చర్యలు పాటించాలని తెలిపారు. ఈ క్షేత్ర పర్యటనలో శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు, ఖమ్మం ఉద్యాన అధికారులు, అయేషా ఫాతిమా, వ్యవసాయ విస్తరణ అధికారిణి, రైతులు కురవపల్లి శ్రీను, ఆవుల పిచ్చయ్య, మలోత్ నరేష్, లకవాత్ శ్రీను, నర్సిరెడ్డి, పసుపులేటి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## టీయూ డబ్ల్యూజె (ఐజేయు) డైరీని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం, జనవరి 22 , మహా:** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (టి యు డబ్ల్యూ జే -ఐ జే యు )డైరీ ని ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ బుధవారం తన చాంబర్లో ఆవిష్కరించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కుల కోసం, సమస్యల కోసం పోరాడుతున్న యూనియన్ పనితీరును ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రాంనారాయణ, జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు ,స్తంభాద్రి జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు, ఉపాధ్యక్షులు మైసా పాపారావు ,జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ ఉపాధ్యక్షులు మామిడాల భూపాలరావు, టీయూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షులు మైనుద్దీన్ ,నగర కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాస్, జనార్ధన చారి,కళ్యాణ్, సత్యనారాయణ, మేడి రమేష్, బుర్రి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లలో అవకాశం ఇవ్వాలి



**బోనకల్, జనవరి 22, మహా:** గత ప్రభుత్వంలో డబుల్ బెడ్రూం ఇళ్లు మంజూరు చేసిన లబ్దిదారులకు ఇందిరమ్మ ఇల్లులో అవకాశం కల్పించాలని టీఆర్ఎస్ కార్మిక సంఘం మండల అధ్యక్షులు బంధం నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని ముష్టికుంట్లలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలో ఆయన మాట్లాడుతూ.. గత టీఆర్ఎస్ ప్రభుత్వంలో గ్రామంలో 50 మంది లబ్దిదారులకు ఇళ్లు మంజూరు చేసిందని అన్నారు. ప్రజాపాలన ప్రభుత్వంలో కేవలం వారిలో ఇద్దరు, ముగ్గురు మాత్రమే ఎంపిక చేయడం ఎంటిని అధికారులను ప్రశ్నించారు. 50 మంది లబ్దిదారులను పరిశీలించి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి. రేషన్కార్డులు కోసం 500 మందిపైగా దరఖాస్తు చేసుకోగా, కేవలం 140 మందితో మాత్రమే జాబితాను సిద్ధం చేశారని వాపోయారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసాలో మరింత మంది అర్హులు ఉన్నారని, వారికి అవకాశం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు షేక్ హుసేన్ సాహెబ్, దొప్ప కృష్ణ, షేక్ ఇబ్రహీం,షేక్ చాంద్పాషా,షేక్ నజీరు,ఎల్కే బాబు ఎస్కరఫీ,దారగాని నాగేశ్వరరావు,బంధం వెంకన్న, బొడ్డుపల్లి నరసింహారావు,కొట్టి నరేష్,పుల్లయ్య,పండగ సీతారాములు తదితరులున్నారు.

## 2న జరిగే టీజేఎస్ ప్లీనరీనీ విజయవంతం చేయండి



**ఖమ్మం సిటి, జనవరి 22, మహా:** తెలంగాణ జన సమితి జిల్లా కన్వీనర్ వి బాబు అధ్యక్షతన జరిగిన ఖమ్మం జిల్లా జనరల్ బాడీ సమావేశంలో ఈ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్రావు పాల్గొని మాట్లాడారు . తెలంగాణ జన సమితి జిల్లా ప్లీనరీ ఫిబ్రవరి 2న నిర్వహించాలని నిర్ణయించడం జరిగిందని , ఈ ప్లీనరీకి ప్రొఫెసర్ కోదండరాం శాసన మండల సభ్యులు , తెలంగాణ జన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పాల్గొంటారని తెలియజేశారు . ఈ సమావేశ ఏర్పాట్లకు జిల్లాస్థాయి కరపత్రం ఫ్లెక్సీల కరపత్రాల ద్వారా ప్రచారం నిర్వహించి జిల్లాలో పార్టీ యొక్క ప్రచారం విస్తృతంగా నిర్వహించాలని కోరారు . ఈ ప్లీనరీను తెలంగాణ వాదులు , తెలంగాణ ఉద్యమకారులు , మేధావులు , కార్మికులు , కర్షకులు , ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు కోదండరాం సార్ అభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు . ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జంగిపల్లి రవి , సర్దార్ , నాగేంద్రరావు , నరసింహారావు , మోహన్ రావు , ప్రసాద్ , అజీమ్ , రాజేందర్ , నాగేశ్వరరావు , సతీష్ పాల్గొన్నారు .

# వేడుకలు ఘనంగా జరగాలి

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**ఖమ్మం, జనవరి -22:మహా:** గణతంత్ర దినోత్సవ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. నెల 26న నిర్వహించనున్న గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా చేయవలసిన ఏర్పాట్లపై బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ ఫ్లాగ్ హొస్టింగ్ చేస్తారని అన్నారు. ఉదయం 9.00 గంటలకు పోలీస్ పరేడ్ గ్రౌండ్ నందు జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా జరిగే జిల్లా స్థాయి వేడుకలో జాతీయ సమైక్యతను తెలియజేస్తూ 3 కల్చరల్ ప్రోగ్రాం లను ఏర్పాటు చేయాలని కలెక్టర్ విద్యాశాఖ అధికారికి తెలిపారు. గణతంత్ర వేడుకల డయాస్, సీటింగ్ ఏర్పాట్లు పోలీస్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ పకడ్బందీగా చేయాలని ఖమ్మం అర్బన్ తహసిల్దార్ కు ఆదేశించారు. ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ ఏర్పాట్లు చేయాలని, దీనిని అప్రమత్తంగా నిర్వహించాలని అన్నారు.జనవరి 26 నుంచి నూతనంగా ప్రారంభమయ్యే పథకాలకు సంబంధించి స్టాల్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. మోడల్ ఇందిరమ్మ ఇండ్ల నమూనాను స్టాల్ లో ఏర్పాటు చేయాలని, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, మహిళా శక్తికి సంబంధించిన స్టాల్ ను గ్రామీణ అభివృద్ధి అధికారి సిద్దం చేయాలని అన్నారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులు, సిబ్బంది ప్రశంసా పత్రాలు అందజేసేందుకు ప్రతిపాదనలు పంపాలని, ఈ జాబితాలో ఔట్ సోర్సింగ్ సిబ్బంది పేర్లు కూడా పంపాలని, వరదల సమయంలో బాగా పని చేసిన సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందేలా చూడాలని, స్వాతంత్ర్య సమరయోధులకు వాహనాలు ఏర్పాటు చేసి వేడుకలలో పాల్గొనేలా చేయాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. సమీక్ష లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ, గణతంత్ర వేడుకలకు అవసరమైన మేర త్రాగునీటి క్యాన్లు ఆర్.డబ్ల్యూ.ఎస్. అధికారులు, మున్సిపల్ అధికారులు సమన్వయంతో ఏర్పాటు చేయాలని తెలిపారు. గణతంత్ర దినోత్సవ వేడుకలలో సాంస్కృతిక కార్యక్రమాల కోసం పాఠశాల విద్యార్థులను తరలించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని వారికి అవసరమైన ఏర్పాట్లను చేయాలని అదనపు కలెక్టర్ విద్యాశాఖ అధికారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, డి.ఆర్.ఓ. రాజేశ్వరి, ఆర్డీఓ నరసింహారావు, కలెక్టరేట్ ఏ.ఓ. అరుణ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగానే అర్హుల ఎంపిక: తహసీల్దార్



**పాలేరు, జనవరి 22, మహా:** తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టబోతున్న నాలుగు పథకాలకు అర్హులను ఎంపిక చేసే ప్రక్రియ చాలా పారదర్శకంగా జరుగుతుందని, ఈ ఎంపిక ప్రక్రియ ఇక పూర్తి కాలేదని, ప్రస్తుతం జాబితాను మాత్రమే ప్రకటించినట్లు కూసుమంచి తహసిల్దార్ కరుణశ్రీ స్పష్టం చేశారు బుధవారం కూసుమంచి మండలంలోని జీళ్ళచెరువు, పాలేరు, మల్లెపల్లి, గోరిలపాడుతండా, చేగొమ్మ పలు గ్రామాలలో గ్రామసభలు నిర్వహించగా జీళ్ళచెరువు గ్రామ సభకు హాజరైన తహసిల్దార్ కరుణశ్రీ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నాలుగు పథకాలను ప్రవేశపెడుతుందని తెలిపారు. ఈ పథకాలకు లబ్దిదారులను ఎంపిక చేసేందుకు కుల గణన సర్వే ఆధారంగా ప్రభుత్వం అర్హుల జాబితాను ఎంపిక చేసిందన్నారు. ఏ ఒక్కరు అర్హులను ఎంపిక చేయలేదని, పై నుంచి వచ్చిన జాబితాను మాత్రమే గ్రామాల్లో సర్వే చేయడం జరిగిందన్నారు. గ్రామసభల్లో చదువుతున్న లిస్ట్ కేవలం అర్హుల జాబితా మాత్రమేనని, ఇదే ఫైనల్ లిస్ట్ కాదని అన్నారు. ఎవరు అపోహ పడోద్దన్నారు. ప్రభుత్వ పథకాల పేరుతో వసూళ్ళకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని, నేరుగా మాకు ఫిర్యాదు చేయవచ్చని స్పష్టం చేశారు. అనంతరం ప్రజలు అడిగిన ప్రశ్నలకు సమాధానాలిచ్చారు. ప్రజల దరఖాస్తు చేసుకోగా నాలుగు బృందాలు దరఖాస్తులను తీసుకున్నారు. పాలేరులో ఎంపీవో రామచంద్రయ్య, మల్లెపల్లి లో ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి హాజరైయ్యారు.

## గ్రామాల్లో గందరగోళంగా ప్రజాపాలన గ్రామసభలు



**మధిర, జనవరి 22, మహా:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో నిర్వహిస్తున్న గ్రామసభలు గందరగోళంగా సాగుతున్నాయని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మందా సైదులు పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆయన మరియు మండల పార్టీ బృందం పలు గ్రామాలలో జరిగిన గ్రామసభలను పరిశీలించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ మధిర మండలంలోని పలు గ్రామాలలో నిర్వహించిన గ్రామసభలు గందరగోళాన్ని సృష్టించాయి తప్ప ప్రజలకు స్పష్టమైన హామీలు కానీ నమ్మకాన్ని గాని ఇవ్వలేకపోయాయి అన్నారు గత పాలకులు అధికార అహంకారంతో అర్హులను పక్కనపెట్టి అనర్హులను ముందు జాబితాలో ఉంచిన ఫలితంగా తీరస్కరణకు గురయ్యారు అన్న విషయం గమనించకుండా అదే ఒరవడిని కొనసాగించడం ప్రజా ఆగ్రహానికి కారణం అయ్యింది అని రేషన్ కార్డుల కోసం ఇందిరమ్మ ఇళ్ల కోసం భరోసా కోసం మొదట లబ్ధిదారులు అని చెప్పి ఆ తర్వాత అర్హులు అని చెప్పి గ్రామసభల్లో ప్రకటించే పేర్లు గ్రామాల్లో అసలైన లబ్ధిదారుల్లో తీవ్రమైన అసంతృప్తిని మిగిల్చాయి. లిస్టులో పేర్లు ఉన్నప్పటికీ తమకి ఇల్లు వస్తుందో రాదో గ్యారెంటీ లేదు.